**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 31.08.2018.**

# పదవీవిరమణ పొందిన ముగ్గురు పోలీసు ఉన్నతాధికారులకు వీడ్కోలు

విధి నిర్వహణలో భాగంగా విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ సుదీర్ఘకాలం వివిధ ప్రాంతాల్లో, వివిధ హోదాల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య పాలనలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పారదర్శకమైన పాలన అందించి పోలీస్ శాఖ ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీవిరమణ చేసిన విజయవాడ అదనపు పోలీస్ కమీషనర్ శ్రీ టి.యోగానంద్ ఐపిఎస్, హోంగార్డ్స్ కమాండెంట్ శ్రీ పి.ప్రకాశరావు మరియు సిఎస్‌డబ్ల్యూ డిసిపి శ్రీ జి.అమర్‌నాధ్ గారి వీడ్కోళ్ళ అభినందన సభ ది.31.08.2018న నిర్వహించడం జరిగింది.

పోలీస్ కమిషనర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన అభినందన సభలో పదవీ విరమణ చేస్తున్న ముగ్గురు పోలీసు ఉన్నతాధికారులను పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపియస్ గారు పూలమాలతో సన్మానించి, సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించినందుకు అభినందించడం జరిగింది.

వీడ్కోళ్ళ అభినందన కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణా ఐపిఎస్, క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్ మరియు విజయవాడ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీ యమ్.సోమయ్య మరియు సంఘ సభ్యులు, పదవీవిరమణ చేసిన అధికారుల కుటుంబ సభ్యులు, సహచర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

-- xx --